

# కదన రంగం

కలువకొలన సదానంద



నేల ఈనింది. రాడ్డు ఈనింది. రోడ్డు పక్కనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జీ ఈనింది. రోడ్డు పొడుగునా వున్న ప్రతి మిద్దె, ప్రతి మేడ, ప్రతి పిట్టగోడా ఈనింది. ఊరు ఊరే ఈనింది. ఎక్కడ చూచినా జనమే, బాలనాగమ్మ కథలో తలారి రాముడి సంతానంలా !

అందరి శరీరాలమీదా కొత్త ఉడుపులున్నాయి. అందరి ముఖాలూ తేటగా వున్నాయి, అందరి గుండెల్లోనూ ఉత్సాహం పరవళ్లు తొక్కుతోంది. ఇంకా ఒంటిగంటన్నర కాలేదు. నేల ఈనిన జనమంతా అప్పటికే సుష్టుగా భోంచేసి వచ్చారేమో; నీరసం అన్నది ఏ కళ్ళలోనూ మచ్చుకైనా కనిపించటం లేదు. వీళ్లెంతలో నిండుగా ముసురుకొన్న జన సందోహం— భగభగలాడుతూన్న మధ్యాహ్నపు ఎండలో కుప్పబోసిన నవరత్న రాశిలా ధగధగ లాడి పోతున్నది.

ఏడాది కొకసారి వచ్చే పండుగ, ఊళ్లో ప్రతిఏటా జరిగే జాతర. దానికి సాటివచ్చే వినోదం మరొకటి లేదు. వేడుకలకు సంపిద్దులై వాడుకగా వచ్చినవాళ్లే అందరూ. నేలపై వెలసిన ఆ నందనంలో పువ్వులన్నీ వవనవలాడుతూ వుండటం సహజమే! అయితే, పున్నమి చంద్రునిలో మచ్చలా, ఆనంద గీతికలో అపశ్రుతిలా, శృంగార మాధుర్యంలో నఖక్షతంలా, ప్రకృతిలో వికృతిలా— ఒక శోకమూర్తి ఒడ్డుకు రాలేక ఆ ఉత్సవ జలధిలో మునకలు వేస్తున్నాడని ఎవరికీ తెలియదు.

ఆ రోజు కనుమ పండుగ. పశువులన్నిటికీ ఆటవిడుపు. ఆటవిడుపు అని పేరేగానీ అసలు ఆట జరిగేది వాటితోనే! తెల్లవారగానే ఊళ్లో పశువు లన్నిటినీ శుభ్రంగా కడిగారు. ఉప్పుచెక్క దంచి వాటికి తిన బెట్టారు. కొమ్ములు సాపుచేసి రంగులు వేశారు. కొమ్ములకు ప్రభలు కట్టారు. నెమలి ఈకలు తురిమారు. ఎవరి మోజుకు తగ్గట్టు వాళ్ల పశువుల్ని అలంకరించుకున్నారు.

పశువులు పరిగెత్తేటంత మేర— వీధులకు అడ్డంగా మామిడాకుల తోరణాలు, రంగు కాగితాల తోరణాలు వేలాడ గట్టారు. మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు పశువుల్ని తరుముతారని ఊరూ వాడా దండోరా వేయించారు. చుట్టు పక్కవున్న పల్లె జనాలు మాత్రం పన్నెండు గంట అయ్యేసరికే ఊరి మీద పడ్డారు. తేనెపట్టు చుట్టూ అంటుకున్న ఈగల్లా.

'అల్లి' దగ్గిర నిలబడ్డాడు అడుసుపల్లి అప్పాజీనాయుడు. పండుగ వేడుకలన్నీ ఒక ఎత్తు, అప్పాజీ నాయుడి హంగు మాత్రమే ఒక ఎత్తు! బెర్లిన్ చొక్కా తొడుక్కున్నాడు. మల్లు పంచె కట్టుకున్నాడు. అతని ఉంగరాల జుత్తు దువ్వినా దువ్వుకోనట్లే వుంటుంది; దువ్వుకోకున్నా దువ్వుకున్నట్లే వుంటుంది. కొంచెం మందు కూడా కొట్టాడేమో, మరింత హుందాగా వున్నాడు.

అడుసుపల్లి అప్పాజీ అంటే తెలియని వాళ్లు ఆ ఫిర్కాలోనే లేరు. అతనంటే అందరికీ గౌరవం. అడుసుపల్లి అప్పాజీ ఎదురుగా వస్తున్నాడంటే ఎంతటి వాళ్లయినా సరే కాసేపు ఆగి, ఒక్కమాటైనా చిరునవ్వుతో పలకరించి ముందుకు సాగుతుంటారు. ఇందుకు కారణం ఏమై వుంటుంది? ఆస్తిపాస్తు లందామా? మరి, అతని కంటే ఎక్కువ ఆస్తులున్నవాళ్ళు ఊళ్లో బోలెడు మంది వున్నారు కదా!... అసలు కారణం యిది. రాజ్యం వీర భోజ్యం అని ఏనాడో అన్నారు. గౌరవ మర్యాదల్ని రాజ్యంతో పోల్చుకుందాం. పాతికేళ్లు నిండిన అడుసుపల్లి అప్పాజీ ఆరడుగుల ఎత్తువాడు. మెలితిరిగిన కండలున్నవాడు. కోరమీసాల్ని జాతికోడెల్లా పోషిస్తున్నవాడు. గుండె ధైర్యానికి దాఖలాగా చేవ కర్రల్లాంటి ప్రత్యర్థుల్ని చీల్చి చెండాడి, ముఖం మీద గాయపు గుర్తు లనబడే గోల్డ్ పతకాల్ని గెలుచుకున్నవాడు. మంచివాళ్ళయినా చెడ్డ వాళ్ళయినా అద్దంలో నీడ చూసుకుంటే, అందులో అప్పాజి నాయుడే కనిపిస్తాడు.

**దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!**



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును.
వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

**డా॥ దేవర**, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి

బ్రాంచి: 26, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు 17.



74 సం.గా అఖండ ఖ్యాతిగాంచిన

**నారసింహ లేహ్యం**

రిజిస్టర్డు ట్రేడ్ మార్కు

అన్ని రకములైన (ముఖ్యముగా పురుషుల) బలహీనతలను పోగొట్టి రక్త వృద్ధిని, పుష్టిని కలిగించు వాజీకరము.
1 డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము.

**పి. వి. ఏ. అండ్ కో.,**
పెందేపి 523273 (ప్రకాశం జిల్లా)

క్యాటలాగు ఉచితము. కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.






ఆంధ్రప్రదేశ్‌లో ఏజన్సీలు ఇవ్వబడుచున్నవి

VIJAYA : MPM


# కదన రంగం

అప్పాజీ అర్జీ దగ్గిర నిలబడటానికి కారణం వుంది. చెరుకూరి గురవయ్యగారి కోడె ఇవాళ బరిలోకి రాబోతోంది. దాని కొమ్ముకు కట్టిన అంగవస్త్రంలో ఏభై రూపాయల పైకం వుంటుంది. ఆ కోడెను అరిమి, ఆ పైకాన్ని చేజిక్కించుకోవటం అన్నది మొనగాళ్ళ కందరికీ ఒక సవాలు! అప్పాజీకి కావలసింది పైకం కాదు; ప్రతిష్ఠ!

అర్జీకి వందగజాల దూరంలో సత్యమ్మ గుడి దగ్గర మేడ కింది గదిలో మైకు అమర్చారు. మేడ చివర ఎత్తుగా నాలుగు దిక్కుల్నీ చూస్తూ నాలుగు లౌడ్‌స్పీకర్లను ఏర్పాటు చేశారు. పిచ్చుక మీదికి విసిరిన వలలాగా లౌడ్‌స్పీకర్లలోంచి సినిమా పాటలు దూకుతున్నాయి— చుట్టూవున్న జనం మీదికి. మధ్య మధ్య ఎనౌన్స్‌మెంట్లు!

పశువుల్ని తరమటం అనే తంతు సత్యమ్మగుడి దగ్గిర నుంచీ ప్రారంభమవుతుంది. అలా పరిగెత్తే పశువుల్ని లొంగదీసుకుని వాటి నుదుట కట్టిన ప్రభల్నీ, కొమ్ములకు కట్టిన పందెపు సొమ్మల్నీ వూడదీసుకోవటం వీరోచిత కృత్యం అనిపించుకుంటుంది. పరుగు మొదలు పెట్టిన పశువును సత్యమ్మగుడి దగ్గిర నుంచీ వంద గజాలదాకా ఎవరూ తాకటానికి వీల్లేదు. పట్టుకోవాలన్నా, ప్రభల్ని వూడబెరుక్కోవాలన్నా—ఆ హద్దు దాటిన తర్వాతనే, ఆ హద్దునే అర్జీ అంటారు. యోధానుయోధులంతా అర్జీ దగ్గిరే కాపు వేశారు. చంద్రుడి పక్కన చుక్కల్లా — వాళ్ళంతా అప్పాజీముందు వెలవెలబోతున్నారు.

చుట్టూ ఉప్పెనలా జనం! ఈలలు, కేకలు, బూతులు, లౌడ్‌స్పీకర్లలోంచి సినిమా పాటల హోరు.

వాచీలోకి చూసుకున్నారు అప్పాజీ. ఇంకా ఒక నిమిషం వ్యవధి వుంది. ఆ నిమిషం ఒక యుగంలా అనిపిస్తోంది.

నూతిలో మూలుగులా చెవి పక్కన "సార్..." అనే సంబోధన వినిపించటంతో పక్కకు చూశాడు అప్పాజీ. ఒరుసుకుంటోన్న గుంపులోంచి యువతలికి — అప్పాజీ చంకలోకి వొచ్చేశాడొక సన్నగరు ప్రాణి, పిండుకొచ్చిన టూత్‌పేస్టులా!

మాసి, నలిగిపోయిన పంట్లాం చొక్కా. చేతిలో చిన్న సంచీ వీపు మీద తలగడ పెడితే చాలు, నేలబారుగా పడుకునేటంత బలహీనంగా వున్నాడు. వయస్సుకేమో యువకుడే! కళ్ళల్లో అరవయ్యేళ్ళ ముసలితనం వుంది.

ఏమిటన్నట్లు చూశారు అప్పాజీ.

పది సెకన్లపాటు గుక్క తిప్పుకోకుండా ఇంగ్లీషు పద్యం అప్పజెప్పాడు 'శోకమూర్తి'. చుట్టూవున్న హోరులో సరిగా వినిపించలేదు.

"ఏమి టేమిటీ?" అన్నాడు అప్పాజీ.

ముక్తసరిగా తెలుగులో చెప్పటం మంచిదనుకున్నాడేమో, "అన్నంతిని రెండ్రోజులయింది. ఒక రూపాయ్..." అన్నాడు శోకమూర్తి.

ఈ రకమైన మొరలేవీ వినిపించుకునే స్థితిలో లేడు అప్పాజీ. అతని ఆలోచనలు చెరకూరి గురవయ్యగారి కోడె పైన మాత్రమే కేంద్రీకృతమై వున్నాయి. అతని ముఖంలో అలక్ష్యం, చీదరింపూ తొంగి చూశాయంటే, అతన్ని తప్పు పట్టవలసిన అవసరం లేదు.

ఇంతలో లౌడ్‌స్పీకర్లో ఎనౌన్స్‌మెంట్! "మహాజనులారా! పశువుల పండగ యింక కొన్ని క్షణాల్లోనే ప్రారంభ మవౌతుంది.

# యమగోల

— డా॥ దాశరథి

ఒక గాఢాంధకార వేళ యముడు
హుటాహుటి దేవుడి వద్దకు వెళ్ళాడు
యమగోల చేయడం మొదలు పెట్టాడు
"ఏమిటీ సంగతి?" అని దేవుడు అడిగాడు
"నేను ఒకణ్ణి హతంచేస్తే, రాజవైద్యుడు జలాల్
వెయ్యి మందిని చేస్తున్నాడు * హలాల్
అతన్నైనా తొలగించండి
నాకైనా వేరేపని కల్పించండి"
అన్నాడు ఆరాటంతో యముడు
విన్నాడు నిశ్శబ్దంగా దేవుడు

* చంపడం

[దీనికి ఒక ఫారసీ కవిత ఆధారం
కవి పేరు మాత్రం అజ్ఞాతం]

అందుకుని బయలుదేరతాయి ఆ తరువాత ఊళ్ళో పశువులన్నీ పరిగెడతాయి అందరూ వాటికి దారి యిచ్చి దూరంగా వుండవలసిందని ప్రార్థన. చిన్నపిల్లలూ, స్త్రీలూ జాగ్రత్త!..." దాంతోబాటే మేడలమీద వున్న వాళ్ళకు, గోడల మీద వున్నవాళ్లకూ హెచ్చరికలు!

జనంలో తొక్కిడి! ఒడ్డువైపు తేరిపార జూచిన శోకమూర్తి మళ్ళీ ఉత్సవ జలధిలో మునిగిపోయాడు

రావణాసురుని తలకాయల్లా పదిమంది అడుసుపల్లివాళ్ళు అప్పోజీకి రెండువైపులా నిలబడి వున్నారు — 'విజయం మనదే' అంటున్న ముఖాలతో. అప్పోజీ తన వాచీ విప్పాడు పక్కనున్న తలకాయ దాన్ని అందుకుని పదిలంగా తన చేతికి కట్టుకుంది. బైరన్న చేతిలో, సైరన్న చేతిలో పూల మాలలున్నాయి. అవి తనకోసమేనని తెలుసుకోలేని అవివేకి కాదు అప్పోజీ.

తప్పెట్లూ, కొమ్ములూ బయలుదేరాయి. పరిగెత్తే ఎడ్లు పక్కదారులు చిత్తగించకుండా, వర్తులంలోకి మళ్ళించటానికి అనువైన మలుపుల్లో నిలబడ్డారు డప్పులవాళ్ళు. కట్టుకున్న మల్లుపంచె మడిచి దిట్టంగా గోచీ పెట్టుకున్నారు అప్పోజీ బంవంతపు పెళ్ళికొడుకుల్లా బిక్కుబిక్కుమంటూ బయలుదేరాయి పినపెద్దగారి ఎడ్లు సంబరం ప్రారంభమయింది

బక్కవీ, బలిసినవీ-ఎడ్లు ఒక్కటొక్కటే పరిగెత్తసాగాయి. బక్కవి చిత్తుగా ఓడిపోయి ఉసూరుమంటూ రొప్పు తీస్తున్నాయి. బలిసినవి వస్తాదులాంటి వాళ్ళను సైతం ఎగరేసుకుంటూ వెళ్ళిపోతున్నాయి. సారామైకం నసాళానికంటిన గొడ్లు జనాల్లోకి దూరేస్తున్నాయి. ప్రభలు వూడిపోతున్నాయి. చొక్కాలు చిరిగిపోతున్నాయి. నేలమీద పడ్డవాళ్ళకు మోకాళ్ళూ, జబ్బలూ డొక్కుపోతున్నాయి. కేకలు, కేరింతలు, లౌడ్‌స్పీకర్ల మోత... అంతా గందరగోళం!

చిన్నకుర్రాళ్ళు కొందరు లేగదూడల్నీ, మేకల్నీ తరిమారు. హాస్యం ఎక్కువ మోతాదులో లేకపోతే పండుగ నిండుగా

కూడా రంగప్రవేశం చేశాయి.


ఎడ్ల వెంటబడి అందుకోవటంలో, వాటి ప్రభల్ని వూడ లాక్కోవటంలో తనకున్న అనుభవాన్నంతా నెమరు వేసుకోసాగారు అప్పోజీ ఎడ్లని తరమాలంటే, దూసుకుపోయే బాణంలా పరిగెత్తగలగాలి. 'వాటిని పట్టి నిలబెట్టటానికి ముక్కుతాళ్ళూ, పలుపుతాళ్ళూ వుండవు ఎడమచేతిని కోడె మూపురం చుట్టూ వేసి లాఘవంగా అదిమి పట్టుకోవాలి. కోడెతోబాటు చకచకా పరిగెత్తాలి. ఒక్కోసారి కాళ్ళు పైకి తేలిపోతాయి. ఎడమచేతి పట్టు వదలకుండా కుడిచేత్తో కొమ్ముల్ని ఒడిసి పట్టుకోవాలి. కోడె పొగరుబోతుదయితే, విదిలించి పారేస్తుంది. కండబలం, గుండెబలం-యివి మాత్రమే చాలవు. చురుకుదనం కూడా వుండాలి. ఈ ఆయుధాలన్నిటినీ ఎప్పటికప్పుడు మెరుపుల్లా ప్రయోగిస్తూ, కొమ్ముకు కట్టినముడి ఒడుపుగా విప్పాకనే, కాళ్ళు తడబడకుండా ఆ పరుగుతోనే కోడెను వొదిలేయాలి. ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా, ఒళ్ళూనేలా-ఈ రెండూ ఒకదాన్నొకటి చెకుముకిరాళ్ళకు మల్లే కొట్టుకోక తప్పదు... అయినా అప్పోజీకి రవ్వంతైనా సందేహం లేదు. బైరన్న, సైరన్నల చేతుల్లో పూలమాలలు తనకోసమేగా వున్నాయి!

లౌడ్‌స్పీకర్ గింగురు మంది "మహాజనులారా! ఇదిగో, చెరుకూరి గురవయ్య

వుండండి. గుండెలున్న వాళ్ళకు సవాల్! కోడె కొమ్ముకు కట్టిన గుడ్డలో ఏభై రూపాయలున్నాయి. లాక్కోగలిగే మొనగాడుంటే లాక్కోవచ్చు!...ఇదిగో, బయలుదేరింది..."

చెరుకూరి గురయ్యగారి కోడె ఖణిల్లున రంకెవేసి మెరుపులా ముందుకు దూకింది. నేలమీది తలలన్నీ పైకి నిక్కాయి. మేడల మీది తలలన్నీ ముందుకు వొంగాయి. ఒక్క చూపుతో, ఒక్కసెకన్లో దాని రూపురేఖల్ని వర్ణించటం సాధ్యమేనా?...బాడిదరంగు కోడె ఒళ్ళు నిగనిగలాడి పోతున్నది. దానివి కండలు కావు. రాతి గుండ్లు. మూరెడెత్తు మూపురం. మెడ చుట్టూ నడుముచుట్టూ కాలి మడమల చుట్టూ సన్నగా నల్లవెండ్రుకలతో పేనిన తాళ్ళు మెడలో మువ్వల చప్పుడు. కొమ్ములకు ఎర్రరంగు. కొమ్ముల చివర ఇత్తడి కుప్పెలు. నెత్తిన నెమలి ఈకలు తొడిగిన కిరపలక. పసుపు రాచిన ముఖాన కుంకుమ బొట్లు కొమ్మున పైకం ముడివేసికట్టిన తువ్వాలు. దాని చూపుల తీవ్రతకు ఎంతగట్టి గుండెకాయైనా నెయ్యిలాగా కరిగిపోవాల్సిందే.

కోడె అల్లి దాటిందో లేదో-కాంతి వేగంతో ఎగిరి మూపురం పట్టుకున్నాడు అప్పోజీ. ఆ రెండో క్షణంలోనే మరో నలుగురైదుగురు అతనికి తోడుగా రథమెక్కారు. అందర్నీ అవలీలగా లాగుతూ పరుగుదీసింది కోడె వందగజాల మేరలోనే-స్వర్ణ



రోహణంలో మార్గమధ్యంలో కూలిపోయిన పాండుసందమల్లా ఆ నలుగు రైదుగురూ ఒక్కొక్కరుగా రాలిపోయారు. మరో ఏభై గజాలకే అప్పాజీ నాయుడు కూడా చొక్కా చింపుకుని నేలను ముద్దెట్టుకున్నాడు. ఈ ఘట్టంతో ఉత్సవం పాకాన పడింది.

అప్పాజీ సిగ్గుతో జేవురించిన ముఖంతో సగంచచ్చి, మళ్ళీ అల్లీ దగ్గరికి చేరుకున్నాడు. అతనిలో పట్టుదల పదింతలైంది.

పందేనికి వొదిలిన పశువులు అలా మూడుముట్లు వేస్తాయి. అవి డప్పులవాళ్ళ అటుకాయింపులతో మళ్ళీ సత్యమ్మ గుడి వద్దకే వచ్చేలా ఏర్పాటు! అప్పాజీకి యింకా రెండు అవకాశాలున్నాయన్న మాట.

ఈసారి లౌడ్‌స్పీకర్‌లో ఎత్తిపొడుపు. "చెరుకూరి గురవయ్యగారి కోడె — యిదిగో మళ్ళీ వస్తోంది. పట్టాలనే మొనగాళ్లకు మరో ఛాన్స్!"

స్వర్గారోహణంలో రాలిపోయిన వాళ్లెవరూ మళ్ళీ దాని జోలికి పోలేదు— ఒక్క అప్పాజీ తప్ప. ఈ సారి ఉడుముపట్టె పట్టాడతను. ఆ పరుగు, ఆ లాఘవం చూచి జనం ముక్కున వేలేసుకున్నారు. అడుసుపల్లి వాళ్ళ పూలదండల్లో ఆశల వాసనలు గుబాళించాయి. అయితే స్వర్గానికి ఇవతలే ఉడుము జారిపోయింది. కాలు బెణికింది, భుజం నలిగిపోయింది. ఉసూరుమంటూ అల్లీ వద్దకు తిరిగి వచ్చాడు అప్పాజీ.

మూడోసారి గర్వంతో విర్రవీగింది లౌడ్‌స్పీకర్. "గుండెలున్న వాళ్ళెవరైనా వుంటే ఇదిగో. లాస్ట్‌ఛాన్స్! చెరుకూరి గురవయ్యగారి కోడె మూడోసారి—చివరిసారి వస్తోంది. సవాల్! పట్టే వీరులే లేరా?..."

పొంగలు కారుస్తూ పరిగెత్తుకొచ్చింది కోడె. అల్లీ దాటుకుంది. అందరికీ ఆశ్చర్యం గొలిపిన విషయమేమంటే — పిర్రాకంతా ఏకైక వీరుడు అప్పాజీ కూడా ఈసారి నుంచున్న చోటనుంచి కదల్లేదు.

అందరితో బాటు అప్పాజీని కూడా ఆశ్చర్యచకితుణ్ణి చేసిన అద్భుతం ఒకటి జరిగింది. గొల్లభామలా సన్నగా తేలిగ్గా వున్న మానవాకారం ఒకటి చెరుకూరి గురవయ్యగారి కోడె మీద వాలింది. ఆ ఆకారం కోడెతో సమఉజ్జీగా పరిగెత్తిందో, లేక కోడె ఆ ఆకారాన్ని తానే ఎగరేసుకుపోయిందో—సరిగ్గా ఎవరూ చెప్పలేరు. సుమారు రెండువందల గజాలకు అవతల గొల్లభామ గాలి కెగిరిన కాగితం ముక్కలా నేలమీదికి వాలింది. పైకం కట్టిన తువ్వాలు లేక, కోడె కొమ్ము బోసిపోయింది.

ఆ గొల్లభామ ఎవరో గుర్తుపట్ట గలిగాడు అప్పాజీ. వాడు ఎవరో కాదు. ప్రకృతిలో వికృతి! 'అన్నంతిని రెండ్రోజులయింది సార్!' అంటూ నూతిలోంచి కేక పెట్టిన శోకమూర్తి.

రోడ్డునిండా జనం కమ్ముకున్నారు. లౌడ్‌స్పీకర్‌లో విసురుళ్ళు తగ్గిపోయాయి. చీమలు దూరని చిట్టడివి లాంటి జన సమూహంలో శోకమూర్తి మళ్ళీ కనిపించనే లేదు.

తన వాచీ అందుకుని చేతికి కట్టుకున్నాడు అప్పాజీ. గంట రెండున్నరయింది. బైరన్నకు, సైరన్నకు ముఖం చెల్లలేదేమో —ఎప్పుడో మాయమైపోయారు.

శోకమూర్తి కనిపిస్తాడేమోనని రోడ్డు పక్కన బడ్డీకొట్టు దగ్గర సిగరెట్టు కాలుస్తూ పావుగంటసేపు నిలబడ్డాడు అప్పాజీ. ఫలితం లేకపోగా, కాఫీ తాగుదామని పక్కనేవున్న హోటల్లోకి నడిచాడు. కాఫీ తాగబోతుంటే, అన్నంతిని పైకి లేస్తున్న శోకమూర్తి కనిపించాడు. బేసిన్ దగ్గరికి వెళ్లి చెయ్యి కడుక్కున్నాడు. బయటకు నడిచాడు.

సగంకాఫీ కప్పులోనే వొదిలేసి, బిల్లు చెల్లించి శోకమూర్తి వెంటబడ్డాడు అప్పాజీ. శోకమూర్తి బ్రిడ్జి దాటి, రైల్వే స్టేషన్‌లోకి నడిచాడు. బుకింగ్ ఆఫీసు దగ్గర నిలబడ్డాడు. కౌంటర్‌లోంచి లోపలికి చూసి "సార్! వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ ఎన్నిగంటల కొస్తుంది?" అని అడిగాడు.

"మూడుముప్పావుకు" అన్నాడు కర్కు.

కిటికీలోంచి కనిపిస్తున్న ఆఫీసు గోడ గడియారంలోకి చూస్తూ డబ్బు లోపలి కందించి, "అనంతపురం— ఒక టిక్కెట్టివ్వండి" అన్నాడు శోకమూర్తి.

టిక్కెట్టు అందుకుని ప్లాట్‌ఫారం పైకి వచ్చాడు. కొళాయి దగ్గరికి వెళ్ళి, డొక్కుపోయిన ముంజేతిని నీళ్ళతో కడుక్కున్నాడు. నోటితో గాయాన్ని ఊదుకుంటూ వెళ్ళి సిమెంటు బెంచీమీద చేరగిల బడ్డాడు. దగ్గరికి వచ్చి నిలబడ్డ అప్పాజీవైపు ఓసారి చూచి, మెల్లగా తలవాల్చుకున్నాడు.

"అనంతపురమా మీది?" అన్నాడు అప్పాజీ.

"ఊ.!"

"... విన్నాకటడుగుతాను..."

"ఏమిటి?"

అప్పాజీ బెంచీ చివర కూర్చున్నాడు. "అదే! నా అంతటివాణ్ణి కూడా మట్టి కరిపించింది ఆ గొడ్డు. ఎవరూ చెయ్యలేనిపని నువ్వెలా చెయ్యగలిగావో— నాకు ఆశ్చర్యంగా వుంది. నీ విజయానికి కారణం ఏమిటో అర్థం కావటంలేదు..." అంటూ ఆగాడు.

అతడివైపు మరోసారి చూశాడు శోకమూర్తి. కొన్ని క్షణాలు మౌనంగా వుండి యిలా అన్నాడు: "ఈ ప్రశ్నకు నేనేం సమాధానం చెప్పగలను?... ఆది మానవుల్ని గురించి తెలుసా మీకు? వాళ్ళు ఆహారం కోసం జంతువుల్ని వేటాడేవాళ్ళు. ఆ వేట వుందే అదొక పెద్ద రిస్కు! కొందరు వాటిని చంపగలిగేవాళ్ళు. మరి కొందరు వాటి వాతబడి చచ్చేవాళ్ళు. ఆ పోరాటంలో వాళ్ళు చచ్చినా, అది చచ్చినా— రెండూ ఒకటే! ఎందుకంటే, వాడి సమస్యకు ఆ రెండూ పరిష్కారాలే!... ఇంకా విశదంగా చెప్పక తప్పదంటే, అలాగే చెబుతాను. నేను కటిక దరిద్రుణ్ణి. డిగ్రీ సంపాదించుకున్నాను ఉద్యోగం సంపాదించుకోలేక పోతున్నాను. తిరుపతిలో ఒక ఉద్యోగానికి ఇంటర్వ్యూకి రమ్మన్నారు. చేతిలో డబ్బులేదు. అతి ప్రయాసతో తిరుపతికి రైలు టిక్కెట్టు మాత్రం కొనుక్కో గలిగాను. ఇంటర్వ్యూ అయిపోయింది. తిరుగుప్రయాణానికి లేకపోతే పోయింది; తిండికి కూడా పైసా లేకపోయింది. ఒక్క రోజంతా అక్కడే ఆగిపోయాను. గత్యంతరం లేక, నిన్న సాయంకాలం టిక్కెట్టు లేకుండా రైలెక్కాను. టిక్కెట్టు ఎగ్జామినర్ యిక్కడ దించేశాడు. ఓపిక వున్నంత వరకూ ఆకలిని భరించాను. ఇక తాళలేని పరిస్థితిలో సిగ్గును చంపుకుని నోరు తెరిచి అడిగాను..." ఈ మాట అంటూ, వాలి

# హైదరాబాద్ నోట్‌బుక్

**తిరుమల రామచంద్ర**

### వైద్యులకు ముఖ్యమంత్రి సలహా :

మానిందిమందు—అని సామెత ఈపతి, ఆ పతి అనకుండా, ఏపతిఅయితేనేమి, మనకు కావలసింది రోగం కుదరడం. అదిన్నీ చౌకగా కుదరడం. దీనికి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఉస్మానియా జనరల్ ఆస్పత్రుల స్వర్ణోత్సవంలో జూన్ 2న సూచించిన పరిష్కారం బాగుంది. అలోపతీ వైద్యవిధానాన్ని, ఆయుర్వేద, యూనానీ, హోమియోపద్ధతులను మేళవించి వ్యాధుల నివారణకు పూనుకోడం ఉచితమని ఇచ్చిన సలహాలు ఆలోచించదగిందే. ఈ ఉత్సవాలను డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభించగా, కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజఅరసు అధ్యక్షతవహించారు. భారతీయ వైద్యవిధానాలు ఇతర వైద్యవిధానాలలో ఉత్తమాంశాలను స్వీకరించాలని వైద్య విద్యార్థులు మూడవ సంవత్సరం నుంచి పేదల ఇళ్లకు వెళ్ళి వైద్యంచేసి అనుభవం సంపాదించాలని డాక్టర్ రెడ్డి సూచించారు ఉస్మానియా మెడికల్ కాలేజీలో స్నాతకోత్తర వైద్య పరిశోధన సంస్థ స్థాపించాలనీ ఆయన మరొక సూచన చేశారు మనదేశ పరిస్థితులకు అనుగుణమైన సమగ్ర వైద్య విధానం రూపొందించాలని శ్రీ దేవరాజ అరసు సూచించారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ సహాయమంత్రి శ్రీ యాదవ్ వైజ్ఞానిక గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ, కుష్ఠు వంటి వ్యాధుల నివారణకు విస్తృత పరిశోధన జరగాలన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ రాజారామ్ కాన్సలేషన్ స్టాంపును విడుదల చేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ మదన్ మోహన్ ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ప్రారంభంలో డాక్టర్ సి. నరసింగరావు స్వాగతం చెప్పారు; ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఎస్. మాధుర్, డాక్టర్ జి. వి. రామయ్య ప్రసంగించారు చివరన డాక్టర్ ఎం. వెంకటరావు కృతజ్ఞత తెలిపారు.

### ప్రాథమిక విద్యలో విప్లవం :

ప్రాథమిక విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి త్వరలో ఈ మార్పులను ప్రారంభంలో ప్రతి జిల్లాలోను కొన్ని గ్రామాలలో సంవత్సరంపాటు ప్రయోగాత్మకంగా అమలుపరుస్తారు. దాని ఫలితాలు చూచి తర్వాత చర్య జరుగుతుంది. ప్రతిజిల్లా ప్రధాన పట్టణంలో బాలభవన్ ఏర్పాటు, ప్రతి పాఠశాల విద్యాస్థాయి పబ్లిక్ స్కూలు స్థాయికి రావడం బాల బాలికల సంపూర్ణ వికాసం ఈ విప్లవం లక్ష్యం. ఈ సంగతులను జూన్ 3 వ తేదీన జరిగిన జవహర్ బాలభవన్ వార్షికోత్సవాలకు చెన్నారెడ్డి తెలిపారు. ఈ ఉత్సవాలకు శ్రీ పర్యాటకశాఖా మంత్రిణి శ్రీమతి రోడామిస్త్రీ అధ్యక్షత వహించారు. బాల భవన్ డైరెక్టర్ శ్రీమతి అల్లావుద్దీన్ అతిథులకు స్వాగతం చెప్పారు. చివరన బాల భవన్ బాల బాలికలు నదులకు సంబంధించిన నృత్య నాటికను ప్రదర్శించారు.

### నిర్బంధంగా యోగాభ్యాసం :

పాఠశాలల్లో స్కేటింగ్ లాగ యోగాభ్యాసాన్ని నిర్బంధంగా నేర్పాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచిస్తున్నదట. యోగ విద్యకు విదేశాలలో వున్నంత ప్రాముఖ్యం స్వదేశంలో లేదు గనుక, దాని వ్యాప్తి అవసరం. ఈ విషయాలను ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి యోగ పరిశోధన కేంద్రానికి జూన్ 3న ప్రారంభోత్సవం జరిపినప్పుడు తెలిపారు. మంత్రులు శ్రీయుతులు వి. వెంకటనారాయణ, టి. హయగ్రీవాచారి, భారత యోగ పరిశోధన సంస్థ ఉపాధ్యక్షులు డాక్టర్ పి. ఎస్. రావు, మహర్షి ధ్యాన విద్యాపీఠం నిర్వాహకురాలు డాక్టర్ హేమలత యోగ విద్యా వైభవం గురించి ప్రసంగించారు.

### జూనియర్ ఇంజనీర్ల మౌనప్రదర్శనం :

సివిల్ అసిస్టెంట్ సర్జనులతోపాటు జూనియర్ ఇంజనీర్లకు కూడా ప్రారంభవేతనం ఆరువందలు ఇవ్వమని, ప్రస్తుతంవున్న వేతనాల వ్యత్యాసాన్ని సవరించాలని కోరుతూ ఆంధ్ర, తెలంగాణా జూనియర్ ఇంజనీర్ల సంఘాల ఆధ్వర్యంలో మే 29వ తేదీన జూనియర్ ఇంజనీర్లు మౌనప్రదర్శనం జరిపారు. ఆంధ్ర, తెలంగాణా సంఘాల ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు కె. జయరామ్‌రెడ్డి, బి. మాధవరావు తమపరిస్థితిని వివరించారు.

---

పోతున్న కళ్ళు పైకెత్తి సూటిగా అప్పాజీ కళ్ళలోకి చూశాడు శోకమూర్తి.


అప్పాజీ కళ్ళు సిగ్గుతో రెపరెపలాడాయి.

"అసలు యాచించడమే పెద్ద తప్పు. అడిగేవాడి అవసరాన్ని ఎవరూ అర్థం చేసుకోరు. అసహ్యించుకుంటారు. ఎవరిలోకం వాళ్లది. నేనైనా అంతే!... ఈ పరిస్థితుల్లో ఇక చేయగలిగిందేముంది?... ఆ కోడెను నేను ఎలా పట్టుకున్నానో, ఆపైకం ఎలా విప్పుకున్నానో నాకే తెలియదు. అంతా కలలాగా వుంది... ఇదండీ సంగతి! మీరేమో విజయం అంటున్నారు. అదేదో దేవరహస్యంలా అడుగుతున్నారు. ఆకలి, అవ

## కదన రంగం

సరం, ఆశ— యివి గాకపోతే యింకేమున్నాయండీ నా విజయానికి కారణాలు?... ఇంకొక విషయం కూడా ఆలోచించండి. ఇంతటి రిస్క్‌లో నేను చచ్చిపోయి వుంటాననుకోండి. నా చావుకు కారణం ఏమిటంటారు?... అదే! ఆకలి, అవసరం, ఆశ!"

ఒక నిముషంపాటు ఆలోచిస్తూ వుండిపోయాడు అప్పాజీ. అతని గుండె చెమ్మగిల్లింది. "సారీ బ్రదర్!..." అంటూ పక్కకు తిరిగాడు. బెంచీమీద ఎప్పుడు వాలిపోయాడో ఏమో, శోకమూర్తి ఒళ్లు మరచి నిద్రపోతున్నాడు. వెళ్లిపోదామనుకున్నాడు అప్పాజీ. అయితే శోకమూర్తి చొక్కా జేబులోంచి నోట్లు తొంగి చూస్తున్నాయి. ఏ జేబు దొంగైనా కాజేయవచ్చు. పోనీ అతన్ని లేపుదామా అంటే, మనస్కరించలేదు. లేచాక 'డబ్బు జాగ్రత్త' అని చెప్పాలి. రైలొచ్చేవరకూ అక్కడే కూర్చుందామనుకున్నాడు అప్పాజీ. వాచీలోకి చూశాడు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రావటానికి యిక అరగంట వ్యవధి మాత్రమే వుంది.



సీరియల్

# మోహనరూప

మాదిరెడ్డి సులోచన

విశ్వం నిదురకు దూరం అయి అటు, ఇటు దొర్లసాగాడు. అతని హృదయంలో ఏదో అశాంతి ఇది అని తెలియదు. మూడు గంటలకు బయట శబ్దం అయితే లేచాడు. ఒకక్షణం కాళ్లు చేతులు విదిలించాడు. బయటికి వచ్చాడు. ఒక స్ఫురద్రూప అయిన యువకుడి గుండెలపై ''స్టెత్'' పెట్టి చూస్తోంది రూపాదేవి. ప్రక్కనే నడివయస్సు స్త్రీ నిలబడి ఉంది.

''ఎక్కువ శ్రమవల్ల అలా అయ్యారు అత్తయ్యా ఏంకాదు రెండు రోజులు విశ్రాంతి చాలు ఈ టానిక్కు తెప్పించు'' అన్నది చీటి వ్రాస్తూ

''ఛ..అతనికంత దగ్గరగా వెళ్లకుంటేనేం?'' విసుక్కున్నాడు విశ్వం. ఆ వచ్చినతను రోగిష్టిలా లేడు అందుకే అతని బాధ

''నీకేమిటయ్యా హార్ట్ ఎటాక్ రావటం ! మిడి, మిడి జ్ఞానంతో ఆలోచించకూడదు.'' అన్నది నవ్వుతూ పిలువకుండానే వస్తుంది నవ్వు, అనుకున్నాడు. వారిని సాగనంపి వచ్చారు తల్లీ, కూతుళ్లు.

''ఓ...మీరు లేచారా ? కాఫీ పెడతాను.'' రుక్మిణి వెళ్లిపోయింది.

రూపాదేవి వెళ్లి కూర్చుంది. అతనికది నచ్చలేదు. తను నిల్చుని ఉండగా ఆమె కూర్చోవటమా ?

''చాలా అలసటగా ఉందండీ. ఆ కన్‌స్ట్రక్షన్ పని నాన్నగారు చూచుకోలేకపోతున్నారు. నాకు వెళ్లక తప్పటం లేదు !''

''నేనుండి పోనా !'' అన్నమాట నోటివరకు వచ్చింది.

''రండి, కూర్చోండి...'' అన్నది కుర్చీ చూపుతూ.

అతను ఆమె ఎదురుగా కూర్చుని ఒక్క మాట మాట్లాడలేకపోయాడు.

''ఈపూట విశ్రాంతి తీసుకుంటే రేపు యెత్తిపోతలు, మాచర్ల, మ్యూజియమ్ చూడ వచ్చు'' అన్నది.

అతనికి మండిపోయింది ఏమిటి ఈమె ఉద్దేశం ! తను లోగడ చూడలేదనా ఈమె భావన !

''మేం చాలాసార్లు చూశాం. మళ్లీచూడాలంటే విసుగు''

( గత సంచిక తరువాయి )

''నాకు మాత్రం పడవలో వెళ్లి మ్యూజియమ్ చూడాలని ఉంది.'' ఇంద్రమోహన్ ఆవులిస్తూ వచ్చాడు.

''మనము చూచాం కదరా...''

''అప్పుడు కడుతున్నారు. మనం పడవలో దాటామా ! అప్పుడు మధ్యన భూభాగం ఉంది.''

''ఇప్పుడు నీళ్లలో పడితేగాని భరించలేనంటావ్.''

''అలా నీళ్లలో వెళ్లటం యెంత అద్భుతంగా ఉంటుందో నీకేం తెలుసురా ! చుట్టూ నీళ్ళూ, స్వేచ్ఛగా తేలిపోయే మేఘాలను చూస్తూ, చిరుగాలుల తాకిడికి ఒళ్లుగగురు పొడుస్తుంటే ఆ అనుభూతి, ఆనందం...'' అతని మాట పూర్తి కాకముందే భుజంపై గట్టిదెబ్బపడింది. అదిరిపడి చూచాడు.

''అయిందా మైమరుపు?'' విశ్వం అడిగాడు

''ఆ...మైమరుపు కాదు నిజంరా...''

''రేపు ఉదయం నాకు హైదరాబాద్‌లో ముఖ్యమయిన పని ఉంది రాత్రికి వెళ్లిపోదాం...''

''జీ హుజూర్ ! ఆజ్ఞ.'' నవ్వేశాడు ఇంద్రమోహన్.

''మీ స్నేహితులు అన్నదాంతోనే ఏకీభవిస్తారా !''

''ఏకీభవించటం అంటే వాడితోపాటు నాకు పని ఉంది అనేవాడిని, స్మాల్ అడ్జెస్ట్‌మెంట్ మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్‌పై నియంతృత్వం ప్రదర్శిస్తున్న అడ్జెస్ట్‌మెంట్...''

''మొదట నోరుముయ్యి.''

***జరిగిన కథ-2:*** స్నేహితులు విశ్వం, ఇంద్రమోహన్, పాషా, స్యామ్సన్, చక్రిలు విహారయాత్ర ముగించుకొని హైదరాబాద్ చేరినపుడు ఇంద్రమోహన్ ఐ. డి. పి. ఎల్‌లో ఇంటర్వ్యూకి వెళ్ళగా; మిగిలిన స్నేహితులు, అక్క సుగుణ, బావలతో కలిసి ఒక సంబంధం చూస్తాడు విశ్వం. ఆమె శ్రీహరి, రుక్మిణిల ఏకైక కుమార్తె డాక్టర్ రూప. ఆమె ఆహ్వానంమీద ధనికుడైన విశ్వం బీదవాడైన ఇంద్రమోహన్‌తో నర్సింగ్‌హోమ్ చూడటానికి సాగర్ వెళ్తాడు

''టీ త్రాగాక, భోజనం వరకు నోరు నువ్వు విప్పవన్నా, విప్పనురా.''

''ఏడ్వు...'' నవ్వుతూ విసుక్కున్నాడు అందరూ టీ త్రాగారు. ఎంత ఉండమన్నా పని ఉందంటూ బయలు దేరాడు విశ్వం.

''థాంక్స్ !'' అన్నాడు ఇంద్రమోహన్.

''నేనే మీకు చెప్పాలి. త్రైవ్‌లీ కంపెనీ...'' అన్నది బస్‌స్టాండ్‌వరకు వచ్చి.

''విస్సీ ! ముద్దు, సుద్దులు ఉంటే చెప్ప అలా వెళ్లొస్తాను.'' గుస, గుసగా అడిగాడు.

''నీవీపుపై గుద్దులున్నాయి. వెధవ వాగుడూ నువ్వూ...''అన్నాడు నవ్వుతూ బస్సు రావటంతో మాటల ఆపాడు.

## 6

''సారీ ఇంద్రా ! శశిధర్ ఇంత మోసగాడని తెలియదు.'' విశ్వం బాధపడుతూ నుదురు రాసుకున్నాడు.

''నాలాంటి వాడిని చూచే అన్నార్రా దురదృష్టవంతుడు స్నానమాడబోతే వడగండ్ల వానని ! నారాతను మార్చగలవా!'' ఇంద్రమోహన్ దిగులుగా అన్నాడు. విశ్వం కడుపులో దేవినట్లు అయింది. ఏనాడు స్నేహితుని ముఖం మీద చిరునవ్వే తప్ప మరోభావం చదువలేదు. అతని మతిపోయింది.

''ఒరేయ్! ఈ ఉద్యోగం కాకపోతే మరొకటి వస్తుందిరా. నువ్వు దిగులు పడకు ''

''నా గురించి కాదురా దిగులు. నీ గురించి, అడగ్గానే ఇచ్చిన డబ్బు సద్వినియోగం చేసుకోలేకపోయానే అనే బాధరా.''

''శశిధర్‌ను నమ్మటం నా పొరపాటు.''

''ఒరేయ్ విస్సీ ! బ్రతికి ఉంటే వడ్డీతో కాకపోయినా అసలు అప్పు తీరుస్తానురా.''

''అప్పుకోసం తప్పు పట్టటం లేదురా. ఆ శశిగాడి మోసం తలుచుకుంటే దిగులుగా ఉన్నది. మన ఒక్కరినే కాదు మరో అయిదారుగురిని మోసగించాడు.''

ఇద్దరూ ఎన్నోరకాలుగా బాధపడ్డారు. శశిధర్ చదువుకున్నవాడే విశ్వానికి అక్కడ, అక్కడ — కలసి పరిచయమై నమ్మకం సంపాదించాడు ఉద్యోగాలిప్పిస్తానని మోసం చేసి డబ్బులాక్కుని బ్రతుకుతున్నాడు అది వీళ్లు ఆరా తీస్తే తెలి